# కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పాలి

- ఆ పార్టీకి ఓటేస్తే మళ్లీ కరెంట్ కష్టాలే
- రైతులను బిచ్చగాళ్లతో పోల్చిన రేవంత్‌రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పాలి
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై ప్రజలకు పూర్తి విశ్వాసం
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి



ఆలేరు మండలం కొలనుపాకలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆలేరు రూరల్, నవంబర్ 18 : సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొలనుపాక, రాఘవాపురం, రాజానగరం, బైరాంనగరం, శ్రీనివాసపురం, పటేల్‌గూడెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహలను అరికట్టేలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టి ఆడబిడ్డలకు మేనమామ అయ్యారన్నారు. కులవృత్తుల పెట్టుబడులకు రూ.లక్ష సాయం అందజేశారన్నారు. స్థలం ఉన్న ప్రతి ఒక్కరికీ గృహలక్ష్మి ఇప్పించే బాధ్యత తనది అని హామీ ఇచ్చారు. దేశానికే అన్నం పెట్టే స్థాయిలో తెలంగాణ చేరుకుందన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఏం అభివృద్ధి జరిగిందో ఆ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. రైతులను బిచ్చగాళ్లతో పోల్చిన రేవంత్‌రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు హరిశంకర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజలు బీఆర్ఎస్‌కు బ్రహ్మారథం పడుతున్నారని, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి 50వేల మెజార్టీతో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశ్‌గౌడ్, మదర్ డెయిరీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఆరె మల్లేశ్‌గౌడ్, సర్పంచులు ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, బక్క రాంప్రసాద్, వడ్ల నవ్యాశోభన్ బాబు, ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ మామిడాల అనీతాఅంజయ్య, విద్యార్థి విభాగం మండలాధ్యక్షుడు మామిడాల భానుచందర్, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు కాసగల్ల అనసూయ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు జంగ స్వామి, వెంటిక మధు, కరికె మల్లేశ్, గంపల విజయ్‌కుమార్, నంద మహేందర్, నాయకులు అరె పాండు, పరిదె సంతోష్, కొటగిరి ఆంజనేయులు, మైదం రంగయ్య, బండ జహంగీర్, బండ రమేశ్, శ్రీకాంత్‌నాయక్, సర్వర్‌పాషా, సొంటెం ప్రవీణ్, బాశెట్టిరాజు, మిట్టపల్లి పాండు పాల్గొన్నారు.



కొలనుపాకలో నిర్వహించిన ప్రచార ర్యాలీలో పాల్గొన్న ప్రజలు



ఆటో యూనియన్ కార్మికులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

## ఆటో కార్మికులకు అండగా ఉంటాం

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి
- 200 మంది ఆటో యూనియన్ కార్మికులు బీఆర్ఎస్‌లోకి చేరిక

యాదగిరిగుట్ట, నవంబర్18: అర్హులైన ఆటో కార్మికులకు దళిత బంధు, బీసీ బంధు, సబ్సిడీ రుణాలను అందజేసి వారికి అండగా ఉంటామని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని ఆయన నివాసంలో 200 మంది యాదగిరిగుట్ట ఆటో యూనియన్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొందపెట్టి వ్యవసాయాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. రైతులంటేనే కాంగ్రెస్ పార్టీకి చిన్నచూపు అని వెల్లడించారు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి నోట మళ్లీ 3 గంటల కరెంట్ మాటే వస్తుందని, అహంకారంతో రైతులపై విషం జిమ్ముతున్నారని దూయబట్టారు. బీఆర్ఎస్ పార్టీ చేయి జారితే ఏమౌతుందో ప్రజలు ఆలోచన చేయాలని సూచించారు. రైతు రాజ్యం పోయి రాబంధుల రాజ్యం వస్తుందన్నారు. కాంగ్రెస్ అంటే ప్రజలకు గోస అని, బీఆర్ఎస్ అంటే భరోసా అని స్పష్టం చేశారు. పదేళ్లలో బీఆర్ఎస్ చరిత్రలో నిలిచిపోయే సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి గడపకూ వెళ్లి చర్చ పెట్టాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, పట్టణాధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, కౌన్సిలర్లు తాళ్లపల్లి నాగరాజు, బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, బీఆర్ఎస్ నాయకులు ఆరె యాదగిరి, ర్యాకల రాజు పాల్గొన్నారు.

### మంత్రి కేటీఆర్ రోడ్డు షోకు 10 వేల బైకులతో ర్యాలీ..

ఈ నెల 20న యాదగిరిగుట్టలో జరిగే మంత్రి కేటీఆర్ రోడ్డు షోకు 10 వేల బైకులతో భారీ ర్యాలీ నిర్వహిస్తామని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలో ఆలేరు నియోజకవర్గ యువజన, సోషల్, విద్యార్థి విభాగం ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలోని ఒక్కో మండలానికి 1000 బైక్‌లు, 2 మున్సిపాలిటీల్లో 1000 చొప్పున బైకులను తరలిస్తామని తెలిపారు. భారీ బైకులతో మంత్రి కేటీఆర్‌కు ఘన స్వాగతం పలుకుతామని చెప్పారు.

## కాంగ్రెస్ హయాంలో కురుమలకు తీవ్ర అన్యాయం

- ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంపత్



సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంపత్

ఆలేరు, నవంబర్ 18 : కాంగ్రెస్ హయాంలో కురుమలకు తీవ్ర అన్యాయం జరిగిందని, స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కురుమల సంక్షేమానికి పెద్దపీట వేశారని మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుండె సంపత్ అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కురుమ ఆత్మ బంధువులందరూ బీఆర్ఎస్ పక్షాన నిలుస్తారని తెలిపారు. ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఆలేరులో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపొందడం ఖాయమన్నారు. ఆలేరు నియోజకవర్గం ఎలా అభివృద్ధి చెందిందో ప్రజలు ఆలోచన చేయాలని సూచించారు. సమావేశంలో కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, పీఏసీఎస్ డైరెక్టర్ కూళ్ల సిద్ధులు, నాయకులు పల్లె మహేశ్, టింకు, శ్రీశైలం, శ్రావణ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీఎన్జీఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్

## ఉద్యోగులపై ఫిర్యాదులను క్షుణ్ణంగా విచారించాలి

- టీఎన్జీఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్

యాదాద్రి భువనగిరి, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల విధుల్లో ఉద్యోగులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని టీఎన్జీఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ కోరారు. మహిళలకు గ్రామీణ ప్రాంతాల్లో కాకుండా.. అర్బన్ ఏరియాల్లో డ్యూటీలు వేయాలని కోరారు. శనివారం భువనగిరి పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు ఓట్లు వేయరనే అపోహ ఉందని, పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ఓటు వినియోగంపై ప్రజలను చైతన్యపరిచామని చెప్పారు. ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఉద్యోగులు ఏ పార్టీకి కూడా ప్రచారం చేయొద్దని సూచించారు. కొంతమంది పాత ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఉద్యోగులపై దుష్ప్రచారం చేస్తున్నారని, ఉన్నతాధికారులు ఫిర్యాదులను క్షుణ్ణంగా విచారించాకే చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల తర్వాత సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామన్నారు. ఉద్యోగులకు డీఏ తమ డిమాండ్ కాదని, తమ హక్కు అని చెప్పారు. అనంతరం జగదీశ్వర్‌ను ఉద్యోగ సంఘాల నేతలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నేత శ్రీనివాస్, ఉద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు మందడి ఉపేందర్‌రెడ్డి, టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు భగత్, జగన్, ఖదీర్, శైలజ పాల్గొన్నారు.

## బీర్ల అయిలయ్య తప్పుడు ప్రచారం మానుకోవాలి

- బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కృష్ణ

రాజాపేట, నవంబర్ 18 : కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య తనపై చేస్తున్న తప్పుడు ప్రచారం మానుకోవాలని బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుంటి కృష్ణ అన్నారు. శనివారం మండలంలోని చల్లూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ పార్టీకి వెన్నుపోటు పొడవమని, కన్నతల్లి లాంటి పార్టీలో ఉంటామన్నారు. బీర్ల అయిలయ్య తమ కులానికి చెందిన వాడైనంత మాత్రాన ఆయనకు ఎలాంటి మద్దతు ఉండబోదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి వైపు ఉంటామని తెల్చిచెప్పారు. బీర్ల అయిలయ్య అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు. సమావేశంలో మదర్ డెయిరీ డైరెక్టర్ అర్కాల గాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సామల రమేశ్, మాటూరి రాజు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**CHANGE OF NAME**
★ I, RAMAIAH KANAMARLAPUDI, R/o. H.No. 1-112/F/1, Huzurnagar, Suryapet-508 204. Changed My Name RAMA RAO KANAMARLAPUDI. S/o. Kondaiah Kanamarlapudi.
NT-320286

**గొప్ప అవకాశం**
గ్లోబల్ సర్టిఫైడ్ కంపెనీ నందు గొప్ప అవకాశం ఇంటి వద్ద చేస్తు నెలకు 25,000 వేలు పైన సంపాదన, నిరుద్యోగులు, గృహిణులు, 18+అందరు అర్హులే సంప్ర॥ 8074545356.
NLG-

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**పాస్‌పోర్ట్ పోయినది**
కన్నెబోయిన నాగార్జున s/o కన్నెబోయిన రాజు R/o H No : 4-85 కోటగురుజు బజర్, నకిరేకల్ టౌన్,& మం., నల్లగొండ జిల్లా. నా యొక్క పాస్ పోర్ట్ (No.Z6321581) నేను నల్లగొండ లోని రామగిరి రోడ్ లో ప్రయాణిస్తుండగా పోయినది.దొరికినవారు సంప్ర॥ 9160929596.
NLG-

**KIDNY STONES**
★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059